10న ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 8 : శరీర పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రీ య బాల స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా శరీర పునర్నిర్మాణ శస్త్ర చికిత్సల కోసం ఆకార్ ఆశ హాస్పిటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 10 న నిర్మల్‌లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని డైస్ కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పుట్టుకతో కలిగే అంగ వైకల్యాలు (గ్రహణం, మొర్రి, అంగలి చిలికా, వంకర పాదం, అతికిన వేళ్లు) అగ్ని ప్రమాదాలు, ఆక్సిడెంట్ వల్ల కలిగిన అంగవైకల్యాలకు ఉచితంగా పరీక్షించి అవసరమైన శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పకడ్బందీగా గృహజ్యోతి సర్వే

ఖానాపూర్, ఫిబ్రవరి 8 : గృహజ్యోతి పథకం అమలుకు పట్టణంలో విద్యుత్‌శాఖ అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. గురువారం గాంధీనగర్, సుభాష్ నగర్, రాజీవ్‌నగర్‌లో విద్యుత్ శాఖ అధికారులు చేపట్టిన సర్వేను కౌన్సిలర్లు కావాలి సంతోష్, రాజూరా సత్యం, ఫౌజియాబేగం పరిశీలించారు. ఈ సందర్భంగా పథకం లబ్ధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు, అధికారులు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఆధార్, రేషన్‌కార్డు, విద్యుత్ మీటర్ నంబర్ వివరాలు తెలుపాలని సూచించారు. విద్యుత్ శాఖ ఏఈ తిరుపతి, నాయకులు షబ్బీర్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి 8 : గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల ఎంపికకు అధి కారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరి స్తున్నారు. దీని ద్వారా అర్హులకు 200 యూనిట్ల ఉచిత కరెంటును ప్రభుత్వం అందజేస్తుంది, ఆధార్, రేషన్ కార్డు, మీటర్ నంబర్‌ను అందజేయాలని విద్యుత్ అధి కారి గిరిశ్‌రెడ్డి, సిబ్బంది నరేష్ పాల్గొన్నారు,

పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

దస్తురాబాద్, ఫిబ్రవరి 8 : అర్హులైన లబ్ధిదారులు గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ కెశెట్టి శ్రీనివాస్ కోరారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200ల యూనిట్లు ఉచితంగా పొందేందుకు మీటర్ రీడింగ్ తీసే సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులకు రేషన్ కార్డు, ఆధార్ కార్డును చూపించి వారి సర్వీస్ నంబర్లను అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All
CHANGE OF NAME
★I, SALLA VAISHNAVI, W/o. Salla Naresh, R/o. 14-126/6-19/A/1, Green City, Rangampet, Mancherial, TS. Changed My Name as SALLA VISHNAVI, W/o. Salla Naresh.
NT-311089
★I, ODDI SARITHA, D/o. Oddi Lingaiah, R/o. 14-126/6-19/A/1, Green City, Rangampet, Mancherial, TS. Changed My Name as SALLA VISHNAVI, W/o. Salla Naresh.
NT-311089
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పునరావాస ఇండ్ల పరిశీలన

కడెం, ఫిబ్రవరి 8 : మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామంలో నిర్మించిన పునరావాస ఇండ్లను గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సంద ర్భం గా డ్రైనేజీ, రహదారి, మిషన్ భగీరథ నీరు, విద్యుత్, తదితర అంశాలపై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 అటవీ హక్కుల చట్టం సెక్షన్ 4 నిబంధనలకు అనుగుణంగా రాంపూర్, మైసంపేట గ్రామాలను తరలిస్తామని పేర్కొన్నారు. రాంపూర్, మైసంపేట గ్రామాల తరలింపు కోసం కొత్తమద్దిపడగ గ్రామంలో నూతనంగా 94 ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అలాగే రాంపూర్, మైసంపేట గ్రామాల్లో ఉన్న పాఠశాలలను మద్దిపడగ గ్రామానికి తరలించాలని గ్రామస్తులు కోరడంతో పాఠశాలల తరలింపు కార్యక్రమాలను చూడాలని ఐటీడీఏ అధికారులకు సూచించారు. అయితే ఇండ్ల నిర్మాణం నాసిరకంగా నిర్మించారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కమిటీ సభ్యులు నిర్మాణ పనులపై చర్చిస్తారని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రాంకిషన్, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, జడ్పీ సీఈవో సుధీర్, డీఆర్డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సుజాతరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏఈలు కెశెట్టి శ్రీనివాస్, సుమన్‌కుమార్, ఎఫ్ఆర్వో అనిత, వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

సమావేశానికి హాజరైన అధికారులు

విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

మంచి మార్కులు సాధించాలి

■ డీఈవో రవీందర్‌రెడ్డి

సోన్, ఫిబ్రవరి 8 : ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సోన్ మండలం పాక్‌పట్ల, సిద్ధుల కుంట గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్నందున విద్యార్థులు 39 రోజుల పాటు కష్టపడి చదివి ఏమైనా సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వెంకన్న, హరీశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12న జిల్లా స్థాయిలో విద్యార్థులకు పోటీలు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 8 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో పలు పోటీ లను నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులు అని వీరికి పేయింటింగ్, కవిత్వం, సింగింగ్, ఉప న్యాస పోటీలను స్థానిక శాంతినగర్ కాలనీలోని జేవీఎన్ఆర్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఆర్థిక సాయం

ఖానాపూర్, ఫిబ్రవరి 8 : పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన నవజాత శిశువు తల్లి మగ్గిడి విజయలక్ష్మికి గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అప్పుడే పుట్టిన పాప అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నదని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పాపను పరామర్శించి ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తామన్నారు. నాయకులు రాజురా సత్యం, దయానంద్, రమేశ్, షబ్బీర్ పాషా శంకర్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

సామాజిక చైతన్యం నింపేందుకే కవి యాత్ర

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 8 : కవుల్లో సామాజిక చైతన్యం నింపేందుకే కవి యాత్రలను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ కవి దామెర రాములు పేర్కొన్నారు. గురువారం నిర్మల్‌లో ఈనెల 11న సూర్యాపేట జిల్లాలోని కోదాడ నుంచి నడిగూడ వరకు కొనసాగే కవి యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈయాత్రను కవులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బీ వెంకట్, కృష్ణం రాజు, వేణుగోపాల కృష్ణ, పత్తి శివప్రసాద్, నేరేళ్ల హనుమంతు, అంబటి నారాయణ, భీమేశ్, కారం శంకర్ ఉన్నారు.

కవియాత్రకు ఎంపిక

బైంసా, ఫిబ్రవరి 8 : సూర్యాపేట జిల్లా కోదాడలో 11న జరిగే రాష్ట్ర స్థాయి కవి యాత్రకు బైంసా కవి జాద ఏ పుండలిక్ రావు పాటిల్ ఎంపికయ్యారు. జాదవ్ పుండలిక్ రావు పాటిల్‌కు కవులు పీసర శ్రీనివాస్ గౌడ్, బసవరాజు, రెడ్ల బాలాజీ, కడారి దశరథ్, ముజ్గి రవి అభినందించారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానించిన గ్రామస్తులు

తానూర్, ఫిబ్రవరి 8 : మండల కేంద్రలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రత్యేక అధికారి వేణుగోపాల్ అధ్యక్షతన గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాధవ్‌రావుపటేల్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ తాడేవార్ విఠల్ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్‌లు మాధవ్ రావుపటేల్, దార్మోడ్ రాములు, మాజీ ఉప సర్పంచ్ నయీమ్, హంగిర్గా సొసైటీ చైర్మన్ హున్గుందే పుండ్లిక్, ముథోల్ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు హెచ్. విఠల్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ అశోక్‌సేట్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయినాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దార్మోడ్ సుభాష్, మాజీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి జాదవ్ జాలంసింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొరం టిప్పర్ల పట్టివేత

బైంసాటౌన్, ఫిబ్రవరి 8 : మండలంలోని మాటేగాం టోల్‌ప్లాజా వద్ద గురువారం మూడు మొరం టిప్పర్లను పట్టుకున్నట్లు ఆర్ఐ కృష్ణగౌడ్ తెలిపారు. కాగా ఒక మొరం టిప్పర్‌ను పట్టుకున్న స్థలంలోనే ఫైన్ వేసి వదిలిపెట్టగా ఇంకో టిప్పర్‌ను రూరల్ పోలీసులకు అప్పగించారు. ఏపీ 25 డబ్ల్యూ 6912 నెంబరు గల మూడో మొరం టిప్పర్ తప్పించుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పట్టుకున్న మొరం టిప్పర్

ఉపాధి కూలీలు హాజరయ్యేలా చూడాలి

మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

మామడ, ఫిబ్రవరి 8 : గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులకు పెద్ద సంఖ్యలో కూలీలు హాజరయ్యేలా చూడాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో కొనసాగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను మొబిలైజ్ చేసి 100 శాతం పనులు జరిగే విధంగా చూడాలన్నారు. ఎంపీడీవో రమేశ్, ఏపీవో శివాజీ తదితరులు ఉన్నారు.

నోటుబుక్స్‌ల పంపిణీ

సోన్, ఫిబ్రవరి 8 : నిర్మల్ మండలంలోని కౌట్ల(కే) గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రాథమికొన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టేషనరీతో పాటు పుస్తకాలు, పలకాలు, పెన్నులను పంపిణీ చేశారు.

పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు

మాట్లాడుతున్న హెచ్ఈవో సలీం

బైంసాటౌన్, ఫిబ్రవరి 8 : ఈ నెల 12వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని హెచ్ఈవో సలీం సూచించారు. మండల అధికారులకు నులి పురుగుల నిర్మూలన, పల్స్‌పోలియో కార్యక్రమంపై ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మార్చి 3వ తేదీన 0–5 సంవత్సరాల పిల్లలందరికీ పోలి యో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రజాక్, ఎంఈవో సుభాష్, సీనియర్ అసిస్టెంట్ సురేశ్ చందర్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

కుంటాల, ఫిబ్రవరి 8 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని బైంసా రూరల్ సీఐ ఎం నైలు పేర్కొన్నారు. గురువా రం ఆయన కల్లూర్‌లో గ్రామస్తులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సరైన పత్రాలు, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. కుంటాల ఎస్ఐ హన్మండ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాటేగాంటోల్‌ప్లాజా వద్ద

బైంసాటౌన్, ఫిబ్రవరి, 8 : మండలంలోని మాటేగాం టోల్‌ప్లాజా వద్ద రూరల్ సీఐ నైలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి కుటుంబానికి నష్టం జరుగకుండా చూసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.

కుంటాల : కల్లూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

దస్తురాబాద్, ఫిబ్రవరి 8 : రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు, వాహన దారులకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. సిబ్బంది లక్ష్మణ్, వెంకటేశ్, రవి, నాయకులు, డ్రైవర్లు,వాహన దారులు,తదిరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమం

సారంగాపూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మురుగు కాలువలు, రోడ్లు, అంగన్‌వాడీలు, అలయాలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 14 తేదీ వరకు ఈ కార్యక్రయం ఉంటుంది. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫ్రూట్స్‌డే

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 8 : నిర్మల్‌లోని బచ్‌పన్ పాఠశాలలో గురువారం పండ్ల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలిపేందుకు ఫ్రూట్స్‌డే నిర్వహించారు. వివిధ రకాల పండ్లు వాటి వల్ల శరీరానికి అందే పోషకాహారం వివరించారు. ప్రిన్సిపాల్ అయ్యన్న గారి రచన, శ్రీధర్, తదితరులున్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

సారంగాపూర్, ఫిబ్రవరి 8 : మండలంలోని ఇప్పచెలిమి గ్రామానికి చెందిన మడావి మారుతి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మారుతి వ్యవసాయం చేస్తుండేవాడు. ఆయన అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. నిర్మల్‌లో చికిత్స చేయించినా నయం కాలేదు. దీంతో ఈనెల ఒకటిన తెల్లవారుజామున చేను వద్దకు వెళ్తున్నానని భార్యతో చెప్పి వెళ్లాడు. మారుతి పురుగుల తాగి పడి ఉండగా భార్య గమనించి నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. 7 తేదీన రాత్రి 11:30 సమయంలో పరిస్థితి విషమించ డంతో మారుతి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకొని రైతు కూలీ..

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి 8 : మండలంలోని కుస్లీ గ్రామంలో కల్లూర్ భూమన్న అనే రైతు కూలీ బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూర్ భూమన్న భూమేశ్ వద్ద వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. బుధవారం రాత్రి ఇంట్లో దూలానికి భూమన్న ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భూమ న్న భార్య దమ్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

తల్లిదండ్రులకు అనుమతి లేదు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 8 : ఈ నెల 11న నిర్మల్‌లో ఐదో తరగతి ప్రవేశాలకు గురుకుల పరీక్ష ఉందని, ఆ రోజు గురుకులాల్లో చదివే పిల్లలను కలుసుకోవడానికి అనుమతి తేదని బీసీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు మోహన్, గంగాశంకర్ తెలిపారు. 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాఠశాలలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

సోన్, ఫిబ్రవరి 8 : నిర్మల్ మండలం కొండాపూర్ శివారులో 11కేవీ విద్యుత్ తీగలు తగిలి జంగల్‌పేట్ కాలనీకి చెందిన కొండా పవన్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంగల్‌పేట్ కాలనీకి చెందిన సాయిరాం, సాయితో కలిసి కొండా పవన్ టెన్నిస్ క్రీడలకు సంబంధించిన ఫ్లెక్సీలను కడుతున్నారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలు తగలడంతో పవన్ అక్కడికక్కడే మృతిచెందాడు. సాయిరాం, సాయికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా ఏరియా దవఖానకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

డీడబ్ల్యూవో ను సన్మానిస్తున్న బాలల సంరక్షణ అధికారులు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి 8 : బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి నాగమణి అన్నారు. నిర్మల్ పట్టణంలోని బాల రక్షా భవన్ ను సందర్శించారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీడబ్లూసి ఛైర్మన్ ఎండీ వహీద్, సభ్యులు సైమన్ సుందర్, జున్ను అనిల్, సల్ల శ్రీలత, డీసీపీవో మురళి, ఛైల్డ్ కోఆర్డినేటర్ గంగాధర్, షేర్ నరేందర్, ఓస శ్రీనివాస్, సగ్గం రాజు, తదితరులు ఉన్నారు.

మురుగు కాలువపై నిర్మాణాల తొలగింపు

నర్సాపూర్(జీ), ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలో గురువారం స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వ్యాపార సముదాయాల ఎదుట పారిశుధ్య పనులకు ఆటంకంగా కాలువలపై ఉన్న సిమెంట్ స్లాబ్‌లను తొలగించారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం స్పెషల్ డ్రైవ్ పారిశుధ్య పనుల్లో భాగంగా గ్రామ సభలో తీర్మాణం చేసి పనులు ప్రారంభించామని గ్రామస్తులు సహకరించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మురుగు కాలువలు మూసుకుపోయి దోమల వల్ల అంటువ్యాధులు ప్రబలుతాయని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న అన్ని మురుగు కాలువల స్లాబ్‌లను తొలగించాలని పలువురు డిమాండ్ చేశారు. ఇందులో పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 8 : కేరళ ప్రభుత్వంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షను నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్మల్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నూతన్‌కుమార్ మాట్లాడుతూ కేరళ ప్రభుత్వంపై మోదీ ప్రభుత్వం జోక్యం చేసుకొని కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అభివృద్ధికి రాష్ట్రాలకు నిధులు ఇవ్వకుండా ప్రజా పాలనను పక్కదారి పట్టించే విధంగా చర్యలు తీసుకోవడం దుర్మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, ఫసి యొద్దీన్, అతిక్, అఫ్జల్, గంగారాం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

శిశు మందిర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

ముథోల్, ఫిబ్రవరి 8 : ముథోల్‌లోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 6వ, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురువారం సైన్స్ ప్రాజెక్టులో భాగంగా చెరువులో ఉండే క్రిమి కీటకాలు, నేలలు రకాలు నేలలో నివసించే వాన పాములు వాటి వల్ల పంటలకు ఉపయోగాల గురించి క్షేత్ర పర్యటన ద్వారా క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ప్రత్యక్ష పద్దతిలో విద్యార్థులకు బోధించడం వల్ల విషయాన్ని త్వరగా అర్థం చేసుకుంటారని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు అడిగే సందేహాలపై సైన్స్ టీచర్ వాసవి వివరంగా వివరించారు. వీరి వెంట ప్రధానాచార్యులు సారతి రాజు, ఆచార్యులు ముడుగుల జీవన్, తదితరులు ఉన్నారు.

రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

ముథోల్, ఫిబ్రవరి 8 : మహోన్నత మానవతా మూర్తి రమాబాయి అంబేద్కర్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని బీఎస్ఐ నిర్మల్ జిల్లా ఆర్గనైజర్ గంగాధర్ శృంగారే మాజీ సమతా సైనిక్‌దళ్ ఆర్గనైజర్ సోన్‌కాంబ్లే గంగాధర్ అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని నలబంద బుద్ధ విహార్ కమిటీ, యశ్వంత్ నగర్, నాగార్జున నగర్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, నలంద బుద్ధవిహార్ కమిటీ సభ్యులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బుద్ధ విహార్ కమిటీ సభ్యులు

త్వరగా వివరాలు నమోదు చేయాలి

సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి

దస్తురాబాద్, ఫిబ్రవరి 8 : మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ రీ వెరిఫికేషన్ ఇంటింటా సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటా గ్యాస్ సిలిండర్ రీ వెరిఫికేషన్ సర్వేను ఆయన పరిశీలించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి డబ్బులు మంజూరైనట్లు, త్వరలోనే వారికి చెక్కులు ఇవ్వనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.